డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

మచ్చ బొల్లారం డివిజన్ శ్రీ దామ్ ఎన్‌క్లేవ్ వరదముంపు ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 21: డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మచ్చ బొల్లారం డివిజన్ శ్రీదామ్ ఎన్‌క్లేవ్, మడికట్ల బస్తీ వరదముంపు ప్రాంతాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ఎయిర్ ఫోర్స్ స్థలాల నుంచి వస్తున్న వరదనీరు పారడానికి సరియైన వరద కాలువలు లేకపోవడంతో శ్రీదా మ్ ఎన్‌క్లేవ్, మడికట్ల బస్తీ లు వరదముంపుకు గురవుతున్నాయన్నారు. వరదముంపు రాకుండా ఎయిర్ ఫోర్స్ నుంచి వచ్చే నీటిని ఒకటిన్నర మీటర్‌తో బాక్స్ డ్రైన్ ఏర్పాటుచేసి పరిష్కరించడానికి ఎయిర్స్ ఫోర్స్ అధికారులు సహకరించాలని అన్నారు. ఇదే విషయాన్ని హకీంపేట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ నరేంద్రవర్మతో కలిసి వివరించారు. ఎయిర్ ఫోర్స్ అధికారులతో కలిసి సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో చర్చించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంతి, ఏఈ రవళి, రమేష్, శోభన్‌బాబు, ప్రశాంత్ రెడ్డి, మహేష్, కపిల్ రావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

ఉప్పల్: సెప్టెంబర్ 21: చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలోని ప్రధాన రహదారిపై వెలిసిన అక్రమ నిర్మాణాలను అధికారులు శనివారం కూల్చివేశారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్ జగన్‌ల అదేశాల మేరకు ప్రధాన రహదారి, కుషాయిగూడ మార్కెట్‌లోని అక్రమ నిర్మాణాలు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న వాణిజ్య సముదాయాలను తొలగించారు. కార్యక్రమంలో సర్కిల్ ఏసీపీ గిరిరాజు, కుషాయిగూడ సీఐ అంజయ్య, ట్రాఫిక్ సీఐ సైదులు, సూపర్‌వైజర్లు రాంచందర్, వేణు, అశ్విని, సిబ్బంది రాజు, గంగాదర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● **జవహర్‌నగర్:** జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కాప్రా తహసీల్దార్ సుచరిత ఆదేశాల మేరకు శనివారం పలు అక్రమ కట్టడాలను కూల్చివేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రాంశంకర్‌నగర్ లో స్ట్రామ్ వాటర్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శ్రీవాణి.

రామంతాపూర్, సెప్టెంబర్ 21 : రామంతాపూర్ డివిజన్‌లోని రాంశంకర్‌నగర్‌లో రూ.77 లక్షలతో చేపట్టనున్న సీవరేజీ స్ట్రామ్ వాటర్ పనులను శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్,చాంద్‌పాషా ,కుమారస్వామి, నారాయణ దాసు, లింగం,కాలనీ వాసులు పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లో ప్రాథమిక పాఠశాల ప్రారంభం

శామీర్‌పేట, సెప్టెంబర్ 21: విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని టాటా సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ప్రెసిడెంట్ వి.రాజన్న సూచించారు. టాటా కంపెనీ సహకారంతో నిర్మించబడిన తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ ప్రాథమిక పాఠశాల భవవాన్ని శనివారం డీఈవో విజయకుమారి ప్రారంభించారు. భవనం నిర్మించినందుకు టాటా కంపెనీ వారికి డీఈవో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా క్లస్టర్ హెడ్ శ్రీరంగధవలే, టాటా ప్రాజెక్ట్ హెచ్‌ఆర్ సునీల్, రీజనల్ డైరెక్టర్ ఇండియన్ హోటల్స్ శ్రీనివాస్, ఎంఈవో వసంతకుమారి, శామీర్‌పేట స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వేణు, పాఠశాల హెచ్ఎం ఎమ్ కల్యాణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మీనాకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రచారి, లలిత, రాఖీ, మమత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

తూకుంటలో మొక్క నాటుతున్న కమిషనర్ వెంకటగోపాల్.

శామీర్‌పేట, సెప్టెంబర్ 21: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకటగోపాల్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్–2024లో భాగంగా ఏక్‌పేడ్ మాకే నామ్‌పే కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహీ సేవా, ఏక్‌పేడ్ మాకే నామ్‌పే కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములుచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, పరమేశ్‌యాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక రాజవెల్లి, ఎన్విరాన్మెంట్ ఇంజినీయర్ కన్వేశ్వర్ రావు,జవాన్లు, పల్లవి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

● **మేడ్చల్ కలెక్టరేట్:** నాగారం మున్సిపల్ పరిధిలోని 6,18 వార్డుల్లో శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి, కమిషనర్ రాజేందర్‌కుమార్, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● **ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్,పోచారం మున్సిపాలిటీల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని అధికారులు,ప్రజా ప్రతినిధులు,సిబ్బంది శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల వార్డుల్లో చెత్త,మురుగునీరు లేకుండా శుభ్రం చేశారు. కార్యక్రమంలో పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి, కమిషనర్ వీరారెడ్డి, ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ఎం.పావని,కమిషనర్ ఎండీ సాబేర్ అలీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

● **పీర్జాదిగూడ:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్‌సింగ్ అన్నారు. శనివారం స్వచ్ఛతా హీ సేవ–24 కార్యక్రమంలో భాగంగా 16వ డివిజన్ ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో చెత్త సేకరణపై అవగాహన క్యార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రమ్య సతీష్‌గౌడ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జ్యోతిరావు పూలె సంఘం నాయకులు

రామంతాపూర్,సెప్టెంబర్21: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని రామంతాపూర్ ముదిరాజ్ సంఘం వద్ద శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సంఘం అధ్యక్షుడు బుర్ర మహేందర్ ముదిరాజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జగదీశ్,నర్సింహ, సురేశ్,శంకరయ్య,మల్లేశ్ యాదవ్ పాల్గొన్నారు.

● **కాప్రా:** కాప్రా సర్కిల్ పద్మశాలి టౌన్‌షిప్‌లో శ్రీ భావనారుషి కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. భావనారుషి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు సీతా ఆంజనేయులు, సొసైటీ ఉపాధ్యక్షులు అతినగరం సుదేశ్, కోశాధికారి అవ్వారు రామకృష్ణ, వీడెం సుదర్శన్, వసుధ తదితరులు బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్లు, సొసైటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

● **జవహర్‌నగర్:**కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, స్వీట్లను పద్మశాలి సంఘం మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గణేష్ నేత చిట్టిమిల్ల, జిల్లా మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక నేత పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, అమరేందర్, విజయ్‌కుమార్, ప్రశాంత్, చక్రపాణి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై లైంగికదాడి..నిందితుల అరెస్ట్

మేడ్చల్, సెప్టెంబర్ 21: అన్నం వండి పెట్టిన పాపానికి నిస్సాహాయ స్థితిలో ఉన్న వృద్ధురాలికి బలవంతంగా మద్యం తాగించి ఇద్దరు యువకులు లైంగికదాడికి ఒడిగట్టారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండమాదారంలో గురువారం రాత్రి ఈ దురాగతానికి పాల్పడిన ఆ ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. వివరాలను శనివారం సీఐ సత్యనారాయణ వెల్లడించారు. వృద్ధురాలు(64) భర్త 10 ఏండ్ల క్రితం చనిపోవడంతో బండమాదారంలో తన కూతురు ఇంట్లో ఉంటుంది. ఆ ఇంటి పక్కన ఉండే ఇంట్లో విద్యుత్ శాఖలో పోల్‌మాన్‌గా పని చేసే దిప్పాల వెంకట్‌రావు(26) నివాసం ఉంటున్నాడు. అతడు ఈనెల 19న రాత్రి వృద్ధురాలి వద్దకు వెళ్లి తన భార్య ఊరెళ్లిందని అన్నం వండి పెట్టాలని కోరాడు. ఇందుకు సమ్మతించిన ఆమె వెంకట్‌రావు ఇంటికి వెళ్లి అన్నం వండి పెట్టింది. ఆ సమయంలో అతడి స్నేహితుడైన బిల్ కలెక్టర్‌గా పని చేసే సయ్యద్ నవాజ్(20) వారి ఇంటికి వచ్చాడు. ఆ ఇద్దరు కలిసి ఇంటి బయట మద్యంతాగారు.బాధితురాలు అన్నం వండి, అతడి కూతురికి పెట్టిన అనంతరం తన ఇంటికి వెళ్లిపోతుండగా వెంకట్‌రావు తన కూతురు వద్దే ఈ రోజు రాత్రి పడుకోవాలని కోరాడు. ఇందుకు ఆమె అంగీకరించకపోయినా ఉండాలని బలవంత పెట్టి వృద్ధురాలికి మద్యం తాగించాడు. అనంతరం బాధితురాలు వెంకట్‌రావు కూతురు పక్కనే పడుకుంది. ఆ తర్వాత కొంత సమయానికి మద్యం మత్తులో ఉన్న వెంకట్‌రావు నిస్సాహాయ స్థితిలో ఉన్న వృద్ధురాలిపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఆ తర్వాత నవాజ్ కూడా లైంగిక దాడికి పాల్పడ్డారు. అదే రోజు వెంకట్‌రావు తన కూతురును తీసుకొని, తన బంధువుల ఇంటికి వెళ్లిపోగా, నవాజ్ తన ఇంటికే వెళ్లిపోయాడు. బాధితురాలు ఉదయం రక్తపు గాయాలతో బలహీనంగా ఉన్న బాధితురాలు వెంకట్‌రావు ఇంటి నుంచి బయటికి వస్తుండగా స్థానికులు గుర్తించి, జరిగిన విషయాన్నిఅడిగి తెలుసుకున్నారు. 108 అంబులెన్స్ ద్వారా దవాకానకు పంపించారు. సమాచారం అందుకున్న పోలీసులు విచారణలో అత్యాచారం జరిగినట్టు నిర్ధారించారు. బాధ్యులైన వెంకట్ రావు, నవాజ్ కోసం గాలిస్తూ మేడ్చల్ బస్టాండ్ వద్ద పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

మేడ్చల్, సెప్టెంబర్ 21: రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం పాలైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన రాగటి జ్యోతి మేడ్చల్‌లోని హాస్టల్‌లో ఉంటూ కొంపల్లిలో పని చేస్తుంది. శనివారం విధులకు వెళ్లేందుకు మేడ్చల్ బస్టాండ్‌కు వస్తుంది. ఈ క్రమంలో జాతీయ రహదారిని దాటుతుండటా వేగంగా వచ్చి లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో జ్యోతి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

పోషకాహార లోపాన్ని నివారించాలి

శామీర్‌పేట, సెప్టెంబర్ 21 : పోషకాహా ర లోపాన్ని నివారించేందుకు ప్రతి ఒక్క రూ కలిసికట్టుగా కృషి చేయాలని సీడీపీవో శారద అన్నారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, అలియాబాద్ సెక్టార్ల పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో శనివారం పోష ణ మాసోత్సవాలు నిర్వహించారు. అనంతరంసామూహిక శ్రీమంతా లు, అన్నప్రాసన,అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు నాగమణి, రేణుక, సీహెచ్‌వో, ఎంపీహెచ్‌వో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నాగారం మున్సిపాలిటీలో...

మేడ్చల్ కలెక్టరేట్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసిన పోషణ్ అభియాన్‌ను గర్భిణి, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు. పోషణ మాసం సందర్భంగా శనివారం నాగారం 18వ వార్డులో గర్భిణులకు సామూహిక శ్రీమంతా న్ని నిర్వహించారు. గర్భిణులకు చైర్మన్ ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున అందజేశారు. కార్యక్రమం లో సీడీపీఓ శారద, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు హరిబాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టీజీఓ అధ్యక్షుడిగా వినోద్‌కుమార్



వినోద్‌కుమార్

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 21: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా టీజీఓ అసో సియేషన్ నూతన అధ్యక్షుడిగా బి.వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కురు మూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసి యేషన్ కమిటీ ఎన్నిక శనివారం తూంకుంటలో నిర్వహించారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వెంకటేశం, ఉపాధ్యక్షులుగా విజయకుమారి, రవీందర్, రఘునందన్‌గౌడ్, జాయింట్ సెక్రటరీగా విష్ణువర్ధన్ రావు, అర్చన, ఆనందరావు, ట్రెజరర్‌గా కరుణాకర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేష్, పబ్లిసిటీ సెక్రటరీగా సత్యనారాయణ, ఆఫీసు సెక్రటరీగా సాయికృష్ణ, కల్చరర్ సెక్రటరీగా నాగమణి, స్పోర్ట్స్ సెక్రటరీగా శంకరయ్య, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా శ్యామల, నాయుడు, స్వాతి, డాలిలను ఏన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివా సమూర్తి, నాయకులు ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పర్యటన

రామంతాపూర్: నాచారం డివిజన్‌లోని జాన్సన్ గ్రామర్ స్కూల్, ఇందిరానగర్, తదితరలోతట్టుప్రాంతాల్లో శనివారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో నాయకులు ముత్యంరెడ్డి,విఠల్‌యాదవ్, మహేశ్‌యాదవ్, ఠాగూర్ పాల్గొన్నారు.

CAUTION NOTICE

The General Public are hereby informed/cautioned that my clients **1) Sri NALLAGULA PRAVEEN KUMAR and 2) Smt. NALLAGULA SWATHI,** both are R/o. Flat No. 101, First Floor, Emmar Homes-1, Maruthi Nagar, Moula-Ali, Hyderabad-500 040, have entered into Agreement of Sale with **M/s. SRI BHAVANA BUILDERS & DEVELOPERS, Rep. by its Partners Sri A.MOHAN RAO, 2) Smt. A.VEDASREE and 3) Sri A.VENKATESWARA RAO,** all are R/o. H.No. 27-10, Near Krupa Complex, Safilguda, Secunderabad-500 056, by paying advance sale consideration amount, in respect of all that **Residential Flat No. 102 in First Floor, admeasuring 1289.46 Sq.feet built-up area** (including all common areas and One Car parking provided in Stilt Parking etc.,) in the Building Complex known as **EMMAR-PATEL HOMES,** together with proportionate undivided share of land admeasuring 53.12 Sq.yards, **constructed on Plot Nos. 338 and 339 in Survey Nos. 245, 268 to 273,** situated at Athwelly Village, Medchal Mandal, M.M. District. My clients came to know through reliable source that the developer is trying to sell/alienate the above said property by suppressing the fact of existing Agreement of Sale to gain wrongfully without executing sale deed in favour of my clients. Therefore, the General Public are hereby cautioned not to make any sale transactions with developer in respect of the said property, if anybody intends to transact, my clients are not responsible for the consequences thereof.

Sd/- B.RATHNAKAR RAO, Advocate
H.No. 24-22, Sivapuri, Malkajgiri,
Hyderabad-500 047,
Ph.No: 9247483014.

CAUTION NOTICE

The General Public are hereby informed/cautioned that my clients **1) Sri NALLAGULA PRAVEEN KUMAR and 2) Smt. NALLAGULA SWATHI,** both are R/o. Flat No. 101, First Floor, Emmar Homes-1, Maruthi Nagar, Moula-Ali, Hyderabad-500 040, have entered into Agreement of Sale with **M/s. EMMAR CONSTRUCTIONS, Rep. by its Proprietor Sri A.MOHAN RAO,** R/o. H.No. 27-10, Near Krupa Complex, Safilguda, Secunderabad-500 056, by paying total sale consideration amount, in respect of all that **Residential Flat No. 101 in First Floor, admeasuring 1674.125 Sq.feet built-up area** in the Building Complex known as **EMMAR-PATEL HOMES,** together with proportionate U/D share of land admeasuring 69.00 Sq.yards, **constructed on Plot No. 338 and Plot No. 339 in Survey Nos. 245, 268 to 273,** situated at Athwelly Village, Medchal Mandal, M.M.District. My clients came to know through reliable source that the developer is trying to sell/alienate the above said property by suppressing the fact of existing Agreement of Sale and trying to gain wrongfully without executing sale deed in favour of my clients. Therefore, the General Public are hereby cautioned not to make any sale transactions with developer in respect of the said property, if anybody intends to transact, my clients are not responsible for the consequences thereof.

Sd/- B.RATHNAKAR RAO, Advocate
H.No. 24-22, Sivapuri, Malkajgiri,
Hyderabad-500 047,
Ph.No: 9247483014.

pnb cards & services limited (a wholly owned subsidiary of PNB)

కార్పొరేట్ కార్యాలయం: 6వ అంతస్తు, PNB హౌస్, 7-భికాజీ కామా ప్లేస్, న్యూఢిల్లీ-110066

ఇమెయిల్: info@pnbcsl.co.in వెబ్‌సైట్: https://pnbcsl.in

కార్యాలయ ప్రాంగణము కావలెను

PNBCSL ఆఫీసు కోసం లీజు / అద్దె ప్రాతిపదికన కార్పెట్ ఏరియా (400 sqft నుండి 500 sqft) తగిన విధంగా నిర్మించబడి రెడీగా ఉన్న హాల్ తరహా భవనం లక్డీ-కా-పూల్, సైఫాబాద్, హైదరాబాద్ / దగ్గరలో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, లిఫ్ట్ సౌలభ్యంతో ఉన్న ప్రాంగణం కావలెను. ప్రాంగణమునకు అవసరమైన అన్ని క్లియరెన్స్ సర్టిఫికెట్లు చట్టబద్ధమైన అధికారులనుండి కలిగి ఉండాలి. 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువకాలం పాటు దీర్ఘకాలలీజు ప్రాతిపదికన తక్షణమే లీజుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఆసక్తిగల యజమానులు అందుబాటులో ఉన్న తమ ప్రాంగణాన్ని/అటువంటి ప్రాంగణాల యొక్క రిజిస్టర్డ్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్లు PNBCSL వెబ్‌సైట్ https://pnbcsl.in లో అందుబాటులో ఉన్న సూచించిన ఫార్మాట్‌లో తమ ఆఫర్‌లను పంపవచ్చు, లేదా అదే పనివేళల్లో పై చిరునామా నుండి పొందవచ్చు. పూర్తిచేసిన ఆఫర్‌ను సరైన సంతకం మరియు సీలు వేసి దిగువ సంతకం చేసిన వారికి, పైన పేర్కొన్న చిరునామాకు (తేదీ: 01/10/2024 & సా॥ 05:00) లోగా /అంతకు ముందుగా పంపించాలి.

PNBCSL ద్వారా ఎటువంటి బ్రోకరేజీ చెల్లించబడదు. **PNBCSL** ఎటువంటి కారణాలను తెలుపకుండా తన స్వంత అభిప్రాయంతో ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంది.

తేదీ: 22-09-2024 | సం/- అధీకృత అధికారి

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ SASTRA- హైదరాబాద్, రీజెన్సీ ప్లాజా, మైత్రి విహార్ ఏరియా, గాయత్రి నగర్, ప్లాట్ నెం.3, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, ఇ-మెయిల్: cs4732@pnb.co.in

బహిరంగ అమ్మకం ప్రకటన

మాచే ఫైనాన్స్ ఇవ్వబడిన దిగువ తెలిపిన వాహనం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** ప్రాతిపదికన బహిరంగ వేలం నిమిత్తం బిడ్లు కోరబడుచున్నవి. రుణగ్రహీతలు రుణాల EMIలు చెల్లించుటలో విఫలమైనందున బ్యాంక్ సదరు వాహనాన్ని జప్తు చేసినది మరియు ఈ వాహనాలను దిగువ తెలిపిన తేదీన బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించినది.

B.O: మలక్‌పేట్ బ్రాంచి, హైదరాబాద్	ఆటో/మోటార్ క్యాబ్/వాహనం రిజిస్టర్ నెం.	రిజర్వు ధర & బయానా & బిడ్ పెంపుదల మొత్తం
రుణగ్రహీత: దేవరశెట్టి కవిత, 23-28, ఫ్లాట్ నెం. 201, శ్రీ లక్ష్మీ అంబిక రెసిడెన్సీ, కృష్ణవేణి నగర్, కొత్తపేట్, హైదరాబాద్-500 060.	మోరీస్ గ్యారేజెస్ ఎలక్ట్రిక్ వెహికల్ Mfg. సంవత్సరం: 2022 Reg.No.: TS 07 JR 2399 కలర్: Currant Red	రూ.14,58,000/- & రూ.1,46,000/- & రూ.5,000/-

వేలం తేదీ & సమయం: 08-10-2024 ఉ॥ 10.30 గం. నుండి సా॥ 4.30 గం. వరకు, వేలం ప్రదేశం: పంజాబ్ నేషనల్ బ్యాంక్, BO: మలక్‌పేట్ (516610), రాఘవేంద్ర క్లాసిక్ హోమ్స్, హైదరాబాద్.

గెలుపొందిన బిడ్డరు అదేరోజు బిడ్ మొత్తంలో 25% మొత్తాన్ని చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని 7 రోజులలోగా బ్యాంకుకు చెల్లించాలి, చెల్లించుటలో విఫలమైనచో ఇప్పటికే చెల్లించిన మొత్తం జప్తు చేసుకోబడును, వాహనం మళ్లీ వేలం ద్వారా విక్రయించబడును. రుణగ్రహీత వేలం సమయం వరకు సదరు తేదీ వరకు వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా బకాయి మొత్తాన్ని చెల్లించుటకు వెసులుబాటు ఉంటుంది. లేనియెడల వాహనం విక్రయించబడును. వాహనం తనిఖీ కొరకు సంప్రదించండి: బ్రాంచి మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, మలక్‌పేట్ బ్రాంచి, **ఫోన్ నెం. 9908801551.** ఇతర వివరాల కొరకు సంప్రదించండి: పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, హైదరాబాద్, **ఫోన్ నెం. 9160247376.** వేలాన్ని రద్దు చేయుటకు/వాయిదా వేయుటకు బ్యాంకుకు హక్కు కలదు.

తేది: 21-09-2024 | **అధీకృత అధికారి**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

కూకట్‌పల్లి వివేకానందనగర్ శాఖ(11191) ప్లాట్ నెం.3&4, మెయిన్ రోడ్, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, టిఎస్-500072

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కూకట్‌పల్లి, వివేకానంద నగర్ శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 1,16,67,957.61 (ఒక కోటి పదహారు లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/ హామీదారు: **మెసర్స్ శ్రీ వీనస్ హెల్త్ సైన్సెస్**, ప్లాట్ నెం.199 P1, సర్వే నెం.108(పార్ట్) మరియు 72 (పార్ట్), రాయ్‌చూర్ గ్రోత్ సెంటర్, చికసుగుర్ హోబ్లి గ్రామం, రాయ్‌చూర్ తాలూకా, రాయ్‌చూర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం-584101, పార్ట్‌నర్/హామీదారు/ ఆస్తి యజమాని: **శ్రీ పోటిబండ్ల బ్రహ్మయ్య, తండ్రి పోటిబండ సుబ్రమణ్యం**, ప్లాట్ నెం.16, ఫేజ్-1 మైత్రినగర్, సర్వే నెం.224(పార్ట్), మదీనగూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500049, పార్ట్‌నర్/ హామీదారు: **శ్రీమతి పోటిబండ్ల శ్రీదేవి భర్త పోటిబండ్ల బ్రహ్మయ్య**, ప్లాట్ నెం.16, ఫేజ్-1 మైత్రినగర్, సర్వే నెం.224(పార్ట్), మదీనగూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500049 వారిని కోరుతూ 08-07-2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత మరియు హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **20 సెప్టెంబర్, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 08.07.2024 నాటికి **రూ. 1,16,67,957.61 (ఒక కోటి పదహారు లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కూకట్‌పల్లి, వివేకానంద నగర్** శాఖ చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు)ను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరణ

సెక్యూరిటీల స్వభావం: కొల్లేటరల్.

శ్రీ పోటిబండ్ల బ్రహ్మయ్యకు చెందిన, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటి, మదీనగూడ గ్రామం మిగిలిన ప్రాంతం వద్దగల, 150.00 చ.గజాలు లేదా 125.40 చ.మీటర్లు విస్తీర్ణం, సర్వే నెం.224 (పార్ట్ 1)లో, నెం.16 కలిగిన ప్లాట్‌పై ఇం.నెం.5-2/16 కలిగిన నివాస భూమి మరియు భవనం యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.7, దక్షిణం: 40' అ.వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం.6/1, పడమర: ప్లాట్ నెం.15.

తేది: 20-09-2024, **అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ ఆయుర్వేద పంచకర్మ

★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రొబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624. NT-331761

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

PEST CONTROL



★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

EDUCATION

★Admissions Open Fashion Designing: విరించి ఇన్‌స్టిట్యూట్, జాబ్ గ్యారంటీ. Branches: తార్నాక, వనస్థలిపురం. 9703165371. NT-22217

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373. NT-338751-All

★వెజ్ హబ్ బిర్యానీ పాయింట్ వారి టిఫిన్ బండ్లు రెంట్‌కి ఇవ్వబడును. టిఫిన్స్ & మీల్స్ బల్క్ ఆర్డర్ మీద సరసమైన ధరకే సప్లయ్. 8886288826. NT-331775

GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-333101

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 12/10 సోమనాథ్ + 3 జ్యోతిర్లింగాలు 8 క్షే; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 క్షే; 16/11 కామాఖ్య యాత్ర 7 క్షే; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377. NT-336721

OLD AGE HOME



★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

★ఈశ్వర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్: 24/7 వృద్ధులకు, పేషెంట్లకు ఇంటిపనికి, వంటపనికి, పిల్లలను చూసుకోవడానికి (M/F) వర్కర్స్‌ను మీ ఇంటికి పంపించగలము. Ph: 8374551099, 8977641099. NT-331678

PLOT FOR SALE



★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-333139

★ఘట్‌కేసర్‌లో కలిసిన GHMCలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332599

★800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655

★Ghatkesar, Aushapur, భువనగిరి, యాదగిరిగుట్ట, Choutuppalలో HMDA వెంచర్లలో ప్లాట్లు అమ్మబడును. 50% బ్యాంకు లోన్స్ సౌకర్యం కలదు. సంప్ర: 9059909744. NT-333109

★Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809

★200 Sq.yds. E/F DTCP Layout, Chinna Chilkamarri G.P., Nr. Bengolore H/W, Shadnagar, Plot No. 52, Sy.No. 10 & 18, per Sq.yad. Rs. 18,000/-. Ph. 9866035262, 9618261071. NT-338752

FARM LAND SALE

★DTCP & RERA Approved 600 Sq.yds. 550 Sft. Fully Furnished Tiny House & Swimming Pool Rs. 65 Lakhs only at Aler -Yadadri, Get Rent Monthly 25,000/-. Ph: 7306916789. NT-334810

FLAT FOR SALE



★Neredmet Near Ramakrishna Puram MMTS Rly. Stn. 2 & 3 BHK Dlx. flats with Occupancy Certificate, No GST, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865. NT-1308

★Dilsukhnagar Chaitanyapuri 3 BHK 2150 Sft., 2 BHK 850 Sft., 24 hrs. Water, Lift, Generator, Under Construction.Ph: 9866208371, 9121868110. NT-98476

HOUSE FOR SALE

★Yapral Near Durgamma Temple, Independent House, North Face, G+1, 135 Sq.yds., Fully Furnished, Negotiable. Cont: 9849606836, 9100278027. NT-334808

WANTED



★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, వి‌ఆర్‌ఎస్ మరియు ఎల్‌ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు ''ఆంధ్ర ఆడ వంటమనిషి'' కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764. NT-331680

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333138

★RTC 'X' రోడ్స్, గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో హౌస్‌కీపింగ్‌కు ఊడ్చుటకు, కడుగుటకు స్త్రీ/పు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9292101119. NT-332530

★Wanted LIC Advisors: Pt/Ft. Earn unltd. Income with Flexible work hrs. Qual: 10th and above. Loc: Sec-bad. 9700971060. NT-04371

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331771-All

CHANGE OF NAME

★I, LAKSHMI S KAMATH, W/o. Sathyanarayana Kamath, R/o. 24-88/11/3, Lakshmi Nagar Colony, East Anandbagh, Malkajgiri, Hyderabad-500 047 shall henceforth be known as SHWETHA NAYAK S Y, Affidavit No. Z517326 sworn before Notary LAKSHMI S KAMATH, Dated 20-09-2024. NT-24811

★I, KAUKAB ANWAR, R/o. H.No. 11-2-939/2, Habeeb Nagar, Nampally, Hyderabad-500 001, hereby Change My Son's Name MULHID MOHAMMED MIR HAFEEZ to MUEED MOHAMMED MIR HAFEEZ for all future purposes. NT-335162

★I, SWAROOPA RANI SABHAPATHI, W/o. Sunil Ingle, D/o. Jagan Mohan Sabhapathi, R/o. H.No. 9-1-364/B/12, Langerhouse, Bapughat, Telangana-500 008. Changing My Son's Name from SAI SIDDHARTH KOUSHAL to SAI SIDDHARTH KOUSHAL INGLE for further future Records. NT-335061

★I, BOONIGIRI LAKSHMAN, S/o. Boonigiri Narsimha, R/o. H.No. 1-3-176/44, Kavadiguda, Secunderabad, TS. My Son School Records mentioned as My Name LAKSHMAN, My Wife Name ANITHA, My Son Name VIGNESH, Surname not included, have Changed correct Names as BOONIGIRI LAKSHMAN, BOONIGIRI ANITHA, BOONIGIRI VIGNESH. NT-Par



CHANGE OF NAME

★I, PERUVALA HARITHA REDDY, C/o. Jagath Reddy Peruvala, R/o. H.No. 3-15, Flat No. 304, Block No. 02, Opp: Small Park, New Malhar, Sahara States, VTC: Mansoorabad, PO: GSI (S.R) Bandlaguda, Dist.: K.V. RR, TS-500 068. Change My Name from P.HARITHA to PERUVALA HARITHA REDDY for all purposes. NT-333148

★I, ARITLA KALAVATHI, W/o. Aritla Vijay, R/o. H.No. 1-74/37/1, YSR Nagar, Bandlaguda, Nagole, Tatti Annaram, K.V. Ranga Reddy Dist., T.S. My Name is ARITLA KALAVATHI and now online updated Name ARITLA SUJATHA as per Aadhar Card. Both Names are belongs to one and the same person only. NT-338754

★I, NEELA SHRUTHI, W/o. Neela Srishailam, R/o. P.No. 58, Road No. 4, Sainath Colony, Injapur, Abdullapurmet Mandal, Rangareddy-501 510, TS. Changed My Name as "BANGARU SRUTHI". NT-333149

★I, PENJERLA RADHIKA, D/o. P.Ramulu, R/o. 10-1-424, Plot No.6, West Marredpally, Sec-bad. I Changed My Name after Marriage as MAROJU VANDANA, W/o. Maroju Narendhar for all Records purpose. NT-98554

LOST

★I, SHAWN MARK ANTHONIO WESLEY, S/o. Late Joe Wesley, R/o. H.No. 12-7-2, Block B, Flat No. 101, Indira Apartments, New Mettuguda, Sec-bad-500 017, TS. I have Lost the following Documents: A) Link Document Number: 1777/2017 in the Name of JOE WESLEY and another B) Link Document Number: 2691/1993 in the Name of VENKAT RAMAN, that the Original Link Documents - Sale Deed No. 2691-1993 and Sale Deed No. 1777/2017 are missing. I believe these Documents were misplaced while I was moving to US from India last 2 years back (2022). If found, pls. Contact me: 9100765069. NT-335060

★I, NITTA GIRI PRASAD, S/o. Nitta Mallaiah, Aged 43 years, R/o. Plot No. 133, Road No. 16, Bhavani Nagar, Mansoorabad, Chintalakunta, L.B.Nagar, RR Dist.-500 074, TS. I Lost My Original Passport No: K3622277 while travelling from L.B.Nagar to Dilsukhnagar by Bike on 25-08-2024. If found, please send it to above Address, +919505685649. NT-335822

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.